# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, సెప్టెంబర్ 20, 2012

13 వ శా. స. X సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 3

శక సంవత్సరం – 1934, భాద్రపదం – 29

## THURSDAY, THE 20th SEPTEMBER, 2012

**13 L.A. X SESSION, VOL— VI No. - 3**

**29 - Bhadra, 1934 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్ కుమార్
శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం
శ్రీమతి టి. సత్యవేద కుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(10వ సమావేశం : మూడవ రోజు)

గురువారం, సెప్టెంబర్ 20, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

    వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా కార్యక్రమం

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

5. ప్రభుత్వ బిల్లులు

    1. 2012, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు
    2. 2012, ఆంధ్రప్రదేశ్ నగరిపాలక సంస్థల (సవరణ) బిల్లు
    3. 2012, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

    (ప్రతిపాదించబడినవి)

6. ప్రకటన

    తిరుపతిలో జరిగే ప్రపంచ మహాసభల సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుట గురించి

7. ప్రకటన

    సెంట్రల్ హల్‌లో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్'

    ఏర్పాటు చేయుట గురించి

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం , సెప్టెంబర్ 20వ తేది , 2012

....

ఉ.9.00

**(THE HOUSE ASSEMBLED AT 9.00 A.M., WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

....

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

The First Adjournment Motion given notice of by Sri M. Narasimhulu Garu and others, Smt. B. Shobha Nagi Reddy and others, Sri E. Lakshminarayana Garu, Sri Julakati Ranga Reddy Garu and Sri G.Mallesh Garu & others regarding the need to roll back hike in prices of Diesel and LPG and proposed Bandh is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others regarding the need to adopt a Resolution for formation of separate Telangana State is disallowed.

The Third Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding the demand for introduction of Sub-Plan for Minorities is disallowed.

The Fourth and Final Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy Garu regarding the alleged damage to crops due to irregular power supply is disallowed.

All the Adjournment Motions are dis-allowed. Let us now go into Question Hour.

(''గ్యాస్ సిలిండర్ల సరఫరాపై పరిమితి ఎత్తివేయాలి, పెంచిన డీజిల్ ధరను తగ్గించాలి, దేశాన్ని విదేశాలకు తాకట్టు పెడుతున్న యూపీఏ ప్రభుత్వం'' అని రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు చేబూని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Let us now go into Question Hour.

(ప్లకార్డులను ప్రదర్శిస్తూ పెంచిన డీజిల్ ధరను తగ్గించాలని నినాదాలు చేస్తూ తెలుగుదేశం సభ్యులు పోడియంవద్దకు వెళ్లారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేయసాగారు)

(''దేశాన్ని విదేశాలకు తాకట్టు పెట్టవద్దు '', ''పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి, చిల్లర వర్తకంలో విదేశీ పెట్టుబడులను రద్దు చేయాలని'' నిదాదాలు చేయసాగారు)

I request all of you to go back to your seats.

(నినాదాల కొనసాగింపు)

Please go back to your seats.

(స్పీకర్ పోడియం వద్ద నిలబడ్డ గౌరవసభ్యులు ''ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి'' అని నినాదాలు చేయసాగారు)

I request the Members to please co-operate. Please co-operate. Please go back to your seats.

(INTERRUPTIONS)

MR.SPEAKER: The House is adjourned to meet again at 10-00 A.M.

.

(The House then adjourned at 09.05 AM)

ఉ.10-00

## THE HOUSE RE-ASSEMBLED AT 10-05 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR

* * *

## సభా కార్యక్రమం

(Members from Telugu Desam, TRS, BJP, CPI and YSRC Parties rushed to the podium and displayed placards)

("పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి", "గ్యాస్ సిలిండర్ల సరఫరాపై పరిమితి ఎత్తేయాలి" అని ప్లకార్డులను ప్రదర్శిస్తూ టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

("తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై వెంటనే శాసన సభలో తీర్మానం చేయాలి"

"ఇమానం ఉంటే ప్రమానం మరువకండి తీర్మానంకై పట్టుబట్టండి" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ

"జై తెలంగాణా" అని టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయసాగారు)

("చిల్లర వ్యాపారంలోకి విదేశీ పెట్టుబడులా** •" అని రాసివున్న ప్లకార్డును బిజెపి సభ్యులు ప్రదర్శించసాగారు)

MR. SPEAKER: I request all the Members to kindly resume their seats.

(Interruptions Continued)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాత్రపూర్వక సమాధానాలు (అనుబంధం-1)

Q.No.27(5538) and 28(5568) are postponed and the remianing questions slated in the agenda are deemed to have been answered.

**MR. SPEAKER: All Papers deemed to have been laid on the Table of the House.**

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1) A copy of the statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget at the end of the fist quarter of financial year 2012-2013, as required under section-11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

2) A copy of the Annual Report of the Andhra Pradesh Labour Welfare Board for the year 2011-2012, as required under Section-31 read with Rule-24 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987 and Rules 1988.

3) A copy of the notification issued in GO MS No. 26, Agriculture and Co-operation (Co-op.IV) Department, dated 16th February, 2012, as required under Section 130 (2) of the Andhra Pradesh Co-operative Societies act, 1964.

MR. SPEAKER: Now, Introduction of bills. Minister for Legislative Affairs.

---

• Expunged as ordered by the Chair

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2012, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D. SRIDHAR BABU: Sir, with your permission, on behalf of Deputy Chief Minister, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2012."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2012."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

### 2. 2012, ఆంధ్రప్రదేశ్ నగరిపాలక సంస్థల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D. SRIDHAR BABU: Sir, with your permission, on behalf of the Minister for Municipal Administration and Urban Development, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012".

(Pause)

The motion was adopted and the bill was Introduced.

### 3. 2012, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI C. DAMODAR RAJA NARASIMHA: Sir, I beg to move:

"That leave be granted to Introduce the Jawaharlal Nehru Technological Universities (Amendment) Bill, 2012."

MR. SPEAKER: Motion moved. Now, the question is :

"That leave be granted to Introduce the Jawaharlal Nehru Technological Universities (Amendment) Bill, 2012."

(Pause)

The motion was a adopted and the bill was Introduced.

ఉ.10.10

(Repeated Interruptions from the Members standing at the Podium)

MR. SPEAKER: I once again request the Members to kindly go back to their seats.

(Interruptions continued)

Now, the House is adjourned to meet again at 11-00 A.M.

**(The House then adjourned at 10-11 AM to meet again at** 11-00 A.M.**)**

ఉ.11.10

**THE HOUSE RE-ASSEMBLED AT 11. 13 A.M.**
**WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

(Even before commencing the proceedings by the Chair, Members other than the Treasury Benches, poured into the podium displaying placards with different slogans in their hands)

MR. SPEAKER: I have an announcement to make to this House.

## ప్రకటన

## తిరుపతిలో జరిగే ప్రపంచ మహాసభల సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుట గురించి

మిస్టర్ స్పీకర్ః డిసెంబరు 27, 28 మరియు 29 తేదీల్లో తిరుపతిలో జరిగే నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు 20-09-2012(గురువారం) సాయంత్రం 5 గంటలకు జూబ్లీహాలులో గౌరవ శాసనపరిషత్తు సభ్యులు, శాసనసభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమయింది.

కావున, దయచేసి గౌరవ శాసన పరిషత్తు సభ్యులు, శాసన సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరడమయింది.

I have also to make another announcement to the Members.

## ప్రకటన

## సెంట్రల్ హాల్‌లో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్' ఏర్పాటు చేయుట గురించి

MR.SPEAKER: All the Members are informed that as per the requests received from several Members, Sri S.P. Tucker, Principal Secretary, Planning would give a power point presentation on the Constituency Development Programme at 3.00 p.m. on Friday, the 21st September, 2012 in the Central Hall of the Old Assembly Building, as such I request the Members to make it convenient and participate in it for a better understanding of the said Programme that has been taken up by the Government in all the Constituencies across the State.

(కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి ''పెంచిన వంటగ్యాస్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని'' రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేయసాగారు)

(కొందరు టిఆర్.ఎస్ సభ్యులు పోడియం దగ్గర నిలబడి ''తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలని'' రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేయసాగారు)

(కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ** • రాజ్యం, ** రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః విద్యుత్ సమస్యపైన చర్చించడానికి దయచేసి సభ్యులందరూ సహకరించండి. చీఫ్ విప్ గారూ.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె)ః అధ్యక్షా, బిఏసిలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం ముఖ్యమైన అంశాల మీద చర్చించడానికి గౌరవ సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. విలువైన శాసనసభా సమయాన్ని వృథా చేయడమే కాకుండా సభను సజావుగా జరగనివ్వడం లేదు. దయచేసి సభ్యులందరూ వారి వారి స్థానాలలో కూర్చొని విద్యుత్ సమస్యపైన చర్చించేందుకు ప్రభుత్వంతో సహకరించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇక వంటగ్యాస్, డీజిల్ ధరల పెంపు గురించి సభ్యులు గొడవ చేస్తున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం శాఖ పరిధిలోనిదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సభ సజావుగా జరుపుకోవడానికి సభ్యులందరూ సహకరించాలని మరోసారి మీ ద్వారా కోరుతున్నాను.

(పోడియం దగ్గర ఉన్న కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులచే "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ** రాజ్యం, ** రాజ్యం" అనే నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER; Some appeal he has made. I request all the Members to please co-operate with the Chair for a smooth conduct of the proceedings. విద్యుత్ సమస్యపైన మనం చర్చించుకుందాం. సభ్యులు సహకరిస్తే షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాం. విద్యుత్ సమస్యపైన చర్చించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నది గనుక దయచేసి చర్చలో పాల్గొనండి. I request the Hon'ble Floor Leaders to please call back your Members. Let us take-up the Short Discussion on power.

(కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి ''పెంచిన వంటగ్యాస్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని'' రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాల కొనసాగించారు)

---

• Expunged as ordered by the Chair

I request all the Members to please resume your seats. Please cooperate with the Chair.

The House is adjourned to meet again at 12.00 Noon.

(The House then adjourned at 11.18 a.m. to meet again at 12.00 Noon.)

మ. 12.10,

(తిరిగి సభ మధ్యాహ్నం గం.12.12 ని.లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

(సభ ప్రారంభం కాగానే తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమామహేశ్వర రావు, ప్రత్తిపాటి పుల్లారావు, యం.లింగారెడ్డి, శ్రీమతి తానేటి వనిత, శ్రీమతి కోళ్ల లలితకుమారి "చిల్లరవర్తకంలో విదేశీ పెట్టుబడులను రద్దు చేయాలి, పెంచిన డీజల్ మరియు వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి" అని వ్రాసిన ప్లకార్డ్సును చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ ఇ.రవీందర్ రెడ్డి, నల్లల ఓదెలు, జి.అరవిందరెడ్డి, జోగు రామన్న, గంప గోవర్ధన్ తదితరులు "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్సు చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ ఇ.లక్ష్మీనారాయణ మరియు శ్రీ వై.శ్రీనివాసరెడ్డి " చిల్లర వ్యాపారానికి విదేశీ పెట్టుబడులు ** • '' అని వ్రాసి ఉన్న ప్లకార్డ్సు చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(సభ్యులు శ్రీ జి. మల్లేష్ మరియు శ్రీ జూలకంటి రంగారెడ్డి పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి ఒక నిమిషం మీ స్థానాల్లో కూర్చోండి. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు మాట్లాడతారు. Yes, Minister for Legislative Affairs మాట్లాడండి.

---

• Expunged as ordered by the Chair

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి): డిప్యూటీ స్పీకర్ సార్, శాసనసభ వర్షాకాలం సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. ఒకవైపు హౌస్ లేనప్పుడు హౌస్‌ను సమావేశపర్చి ప్రజా సమస్యలపై చర్చించాలని బయట గగ్గోలు పెట్టే ప్రతిపక్ష పార్టీలు, తీరా హౌస్‌ను సమావేశపర్చిన సమయంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత నివ్వకుండా, ప్రభుత్వం ఏ అంశంలోనైనా సరే డిస్కస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కూడా ప్రతిపక్షపార్టీలు అందుకు ప్రాధాన్యం ఇవ్వకుండా సభను స్థంభింప చేసేందుకు ప్రయత్నం చేస్తూ, సభ జరగనీయకుండా అడ్డుపడటం చాలా శోచనీయం. ప్రజా సమస్యలపై ఆలోచన చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపైన ఉంది. ఈ రోజున కూడా వారు సభలో లేవనెత్తే ప్రతి అంశంపైన అంటే డీజల్  ధర పెంపు పైన గానీ, వంట గ్యాస్ సమస్య పైనా గానీ చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చర్చ ద్వారా వారు లేవనెత్తే ప్రతి అంశానికి మేం జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రధానమైన ప్రజా సమస్యలపై వేటిపైనా సరే వారు చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లైతే, వాటికి సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరోసారి గౌరవ ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకు సహకరించవల్సిందిగా కూడా నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు, ప్రతిపక్షాలు చర్చకు సిద్ధంగా ఉండకపోవడం శోచనీయం. రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు.  ప్రతిపక్ష పార్టీలు సభను నిర్వహించవల్సిందిగా కోరినప్పుడు, అందుకు సిద్ధపడి ప్రభుత్వం ముందుకు వచ్చి సభను నిర్వహించేందుకు తోడ్పడి, బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో ప్రతిపక్షాలు కోరిన విధంగా అజెండాలో ప్రధాన ప్రజా సమస్యలపై చర్చించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందనే విషయాన్ని ప్రతిపక్షపార్టీలు గమనించాలని నేను మీ ద్వారా ఆ యా పార్టీలను కోరుతున్నాను. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ఇంకా చేర్చే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు అందుకు సహకరించపోవడమే గాక, సభను ఏ విధంగా అడ్డుకోవాలనే అంశానికి ప్రాధాన్యతనిచ్చి ఈ విధంగా చర్చ జరగనీయకుండా చేయడానికి కంకణం కట్టుకున్నాయి. ప్రజలందరూ చూస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు ప్రజా సమస్యలను ప్లకార్డ్స్ ద్వారా సభకు తెలియజేస్తున్నారు, కానీ వాటన్నింటిని మేం చర్చించుటకు గానీ, సమాధానం చెప్పుటకు గానీ సిద్ధంగా ఉన్నాం. చర్చకు సంబంధించిన అన్ని ప్రజా సమస్యలపై చర్చకు సహకరించమని ప్రధాన ప్రతిపక్షపార్టీని మరియు ఇతర మహాశయులకు మరొకసారి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:  దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి. ఒక నిమిషం నేను చెప్పేది వినండి. రాష్ట్రంలో ఉన్నటువంటి సమస్యలపైన మరియు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో సభలో ఉన్నటువంటి  అన్ని పార్టీలు కలిసి కూర్చొని చర్చించి నిర్ణయించిన అన్ని అంశాలపైన ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉందనే విషయాన్ని పదే పదే శాసనసభా

వ్యవహారాల శాఖ మంత్రి గారు ప్రభుత్వం తరపున చెబుతున్నారు కాబట్టి దయచేసి రాష్ట్ర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించమని, ఆ చర్చలో పాల్గొనమని నేను కూడా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభా సమయాన్ని వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి అనువైన విధంగా సభలో చర్చ జరిపి, అందులో పాల్గొనవల్సిందిగా మీ అందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మీ, మీ స్థానాల్లో కూర్చొని మీరు వ్యక్తపర్చదలచిన అంశాలను ప్రస్తావించవల్సిందిగా కూడా నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించాలని మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, దయచేసి సభ నడవడం కోసం సహకరించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం కూడా ఆ చర్చలో పాల్గొని సమాధానం చెప్పడానికి, ఆ సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు పదే పదే గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. అందుకు మీరు సహకరిస్తే మొదటగా విద్యుత్ సమస్యను మనం చర్చకు తీసుకుందాం. రాష్ట్ర ప్రజానీకం ఎదుర్కొంటున్న కరెంటు సమస్య మీద చర్చించాలని పదే పదే మీరు కోరిన మీదట, బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు కోరడం జరిగింది. ఆ సమస్యపైన సభలో చర్చించుకునేందుకు వీలుగా సహకరించవల్సిందిగా గౌరవ సభ్యులనందరినీ కోరుతున్నాను. విద్యుత్ సమస్యపై చర్చను ప్రారంభించేందుకు అవకాశం కల్పించాలని ప్రతిపక్షపార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభ్యులుగా సభలో మీరు ప్లకార్డ్స్ ద్వారా చెబుతున్న అన్ని సమస్యలపై చర్చించడానికి అవకాశం ఉంది.దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చొని సభ సజావుగా నడిచేందుకు సహకరించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: తప్పనిసరిగా మీరు మీ, మీ స్థానాల్లో కూర్చుంటే, అందరికీ కూడా సమస్యలపై మాటాడి ప్రభుత్వానికి అభిప్రాయం చెప్పే అవకాశం వస్తుంది. అభిప్రాయాలన్నింటినీ ఇప్పటికే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తీసుకోవడం జరిగింది.బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చాలా స్పష్టంగా మీరు చెప్పినటువంటి అజెండానే ఇది. కరెంటు సమస్యను సభలో చర్చించాలని మీరు కమిటీలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ అజెండానే ప్రస్తుతం చర్చించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందరికీ కూడా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. అత్యంత విలువైన సభా సమయాన్ని వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక సభ్యుడిపైన ఉంది. రాష్ట్ర ప్రజానీకం అంతా గమనిస్తోంది. కరెంటు సమస్యను సభలో చర్చిస్తారని, పరిష్కారం లభిస్తుందనే విధంగా రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తోంది. విలువైన సభా సమయానికి ప్రాధాన్యతనిచ్చి అత్యంత విలువైన కరెంటు సమస్యపై చర్చించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, కరెంటు సమస్యకు ఒక పరిష్కారం కావాలని అందరం కోరుకుందాం. కాబట్టి దయచేసి మీరందరూ సహకరిస్తే ప్రభుత్వం కూడా కరెంటు సమస్యపై

చర్చించడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం కూడా పదే పదే విజ్ఞప్తి చేస్తోంది. నేను కూడా పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

మ.12.20

ప్రజా సమస్యల మీద చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వం ఈ విషయం పదే పదే విజ్ఞప్తి చేస్తున్నది. నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దాము. ముఖ్యంగా సామాన్యుడికి కావలసిన కరెంటు సమస్య మీద మాట్లాడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి అందరూ మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. దయచేసి అందరూ కూర్చోవాలని కోరుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు (విశాఖపట్నం-సౌత్): ఈ శాసన సభ సమావేశాల్లో రాష్ట్రంలోని కొన్ని కీలకమైన సమస్యలకి సంబంధించి ప్రతి పక్షాలు జవాబు ఆశిస్తే, రాష్ట్ర సమస్యల పరిష్కారం ఉంటుందని ఆశించాము. ముఖ్యంగా విద్యుత్తు, ఫీజు-రీఇంబర్స్‌మెంట్ మొదలైన వాటికి సంబంధించి లఘు చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి. ఈ ప్రభుత్వానికి అనేక సూచనలు ఇచ్చే తీరులో ప్రతిపక్షాలు ఉండాలి. తమరు కూడా ఆవేదనను వ్యక్తపరచారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించవద్దు. ప్రభుత్వం ముందుకు వస్తుంది. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు ముందుకు వచ్చి రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి అందరూ ఇచ్చే సూచనలు, వారి విమర్శలకు ప్రభుత్వం జవాబు చెప్పే పరిస్థితిలో ఉందని తెలిపారు. ప్రభుత్వం ముందుకు వచ్చి, సహకరించమని చెప్పినా, వారు వినలేని పరిస్థితి ఉంటే అది చాలా దురదృష్టకరము. ఇప్పటికయినా, ప్రతిపక్ష పార్టీ నాయకులందరిని కాంగ్రెస్ పార్టీ తరపున సహకరించవలసిందిగా కోరుతున్నాము. ప్రజా సమస్య అయిన విద్యుత్ మీద చర్చకు ముందుకు రావాలని హృదయపూర్వకంగా వారందరిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు-ఈస్ట్) : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరము. గడచిన మూడు సంవత్సరాలు రాష్ట్రంలో అనేక విపత్కర పరిస్థితులు, ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజల యోగ క్షేమాల కోసం చిత్త శుద్ధితో అనేక కార్యక్రమాలు తీసుకొని, అనేక కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. ప్రత్యేకించి, ప్రతిపక్ష పార్టీలకు ప్రజల యోగ క్షేమాల పట్ల చిత్తశుద్ధి లేని విషయం స్పష్టంగా కనబడుతోంది. రాష్ట్రంలోని అన్ని సమస్యలకు సంబంధించి సమాధానం చెప్పడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందనే విషయం గ్రహించాలని కోరుతున్నాను. ఇటువంటి సందర్భంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. రాష్ట్ర ప్రజల యోగ క్షేమాలకు సంబంధించి వారికి చిత్తశుద్ధి లేదు. ఈ రాష్ట్రం భ్రష్టు పట్టాలనీ, రాష్ట్ర ప్రజలను కుంగదీయాలనే

విధంగా వారి ఆలోచనా విధానాలు ఉన్నాయి. తమ ద్వారా ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్ద మనస్సు చేసుకొని రాష్ట్రంలోని సమస్యలపై చర్చించాలని కోరుతున్నాను. మనకు అనేక సమస్యలు ఉన్నాయి. రైతు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ఇంజనీరింగ్ కాలేజీలు మరియు ఇతర సమస్యల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కారం చేసే దిశగా ప్రయాణిస్తూ ఉంటే, కేవలం కొందరు వ్యక్తులు స్వార్థం కోసం రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో చర్చించి, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనే ప్రయత్నం చేస్తూ ఉంటే, ఇక్కడ వీరంతా విలువైన శాసన సభ కాలాన్ని ఈ విధంగా వృథా చేయడం దురదృష్టకరం. దయచేసి, ఇప్పటికయినా, ఆలోచన చేయాలి. రాష్ట్రంలోని ప్రజలు ముందుకుసాగే విధంగా చిత్తశుద్ధితో సమస్యలపై చర్చించి పరిష్కారాన్ని తీసుకురావాలి.

( అంతరాయం )

విద్యుత్, డీజిల్ మొదలగు అనేక సున్నితమైన సమస్యల మీద శాసన సభలో చర్చల ద్వారా ఊరట కలుగుతుందనే ఆలోచనతో ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, వ్యక్తిగత అంశాల కోసం రాజకీయంగా లబ్ధి పొందాలని, రాష్ట్ర ప్రజలందరిని తప్పు దోవ పట్టించే ప్రయత్నంలో వారంతా ముందుకు పోతున్నారు. ఇటువంటి వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తున్నట్లు పత్రికలలో చెప్పడం జరిగింది. అటువంటి ప్రయత్నం విరమింప చేయాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. దయచేసి వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం ప్రయత్నించాలని కోరుతున్నాను. నిమిషం కూడా శాసన సభ సమావేశం జరగకుండా కాలాన్ని వృథా చేయడం జరుగుతోంది. అలా కాకుండా, ప్రజల సమస్యలను చర్చించాలని తమ ద్వారా వారిని వేడుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి, అందరూ మీ మీ స్థానాలలో కూర్చోండి. మీకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. ఈ సభా సమయం చాలా వృథా అయింది. సభా సమయం సద్వినియోగం చేసుకోండి. బయట ఇదే ప్రాంగణంలో మాక్ అసెంబ్లీని నిర్వహించడం చూసాము. ఈ సభా సమయాన్ని వినియోగించుకోండి. ఈ సభ ఏర్పాటు చేసింది అందుకే.

( అంతరాయం )

దయచేసి అందరూ కూర్చోండి. మీకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. దయచేసి మీరు కూర్చోండి. మీ సమస్య మీద మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. దయచేసి కూర్చోండి.

( అంతరాయం )

ప్రధాన ప్రతి పక్ష పార్టీ విప్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మీ పార్టీ సభ్యులను కూర్చోబెడితే సభలో, సమస్యలపై చర్చించుకోవడానికి సిద్ధంగా ప్రభుత్వం ఉంది. మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. సభను నడుపుకుందాము.

( అంతరాయం )

శ్రీ డి. శ్రీధర్ బాబు : సభను ముందుగా ఆర్డర్‌లో పెట్టండి. వారంతా వారి వారి సీట్లలోకి వెళ్లాలని అప్పీల్ చేస్తున్నాను.

( అంతరాయం )

ముందుగా సభను ఆర్డర్‌లో పెట్టండి, తరువాత వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నేను పద పదే ప్రతి ఒక్క సభ్యుడిని వారి వారి సీట్లలోకి వెళ్లమని కోరుతూనే ఉన్నాను. మనందరం రాష్ట్ర ప్రజల సమస్యలను చర్చించడానికి ఇక్కడికి వచ్చాము. దయచేసి మీ మీ స్థానాలలో కూర్చోండి. అందరికి అవకాశం ఇస్తాను. చర్చిద్దాము. ప్రజా సమస్యల పరిష్కారం గురించి చర్చిద్దాము. దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి. దయచేసి కూర్చోండి. ఈ విధంగా ఉంటే సభను ఏ విధంగా నడుపుకుంటాము. మీ అందరికి అవకాశం ఇస్తాను. మీరందరూ మీ మీ అభిప్రాయాలను వ్యక్తపరచాలి. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, గత మూడు రోజులుగా, శాసన సభలో ప్రధాన బాధ్యత గల ప్రతి పక్షాలుగా మేము ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం సరైన పద్ధతిలో స్పందించడం లేదు.

( అంతరాయం )

ఈ రోజు ప్రజా సమస్యల మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

మ.12.30

ప్రధానంగా ఇది యావత్ భారతదేశానికి సంబంధించిన సమస్య. విదేశీ పెట్టుబడులు భారతదేశానికి ఆహ్వానించబడుతున్నాయి. గతంలో 'విదేశీ దోపిడీ దారులారా, మీరు ఈ దేశాన్ని వదలి వెళ్లింపోండి' అని నినదించడం జరిగింది. డీజిల్ ధరలను పెంచారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మల్లేష్ గారు, మీరు మీ పార్టీ సభ్యులను వారి వారి స్థానాల్లోకి కూర్చోమని చెప్పండి.

శ్రీ జి. మల్లేష్ : సార్ డీజిల్ ధరలను పెంచారు.

(మైక్ కట్ చేయబడింది)

MR.DEPUTY SPEAKER: Minister for Legislative Affairs, you please appeal to all the Floor Leaders………….

(INTERRUPTIONS)

SRI D. SRIDHAR BABU: Sir, we do not have any hesitation to appeal to the Hon'ble Floor Leaders. నేను గౌరవ మల్లేష్ గార్ని మరియు వారి సహచర పార్టీల వారిని కోరేదేమంటే, వారి వారి పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో కూర్చొంటే definitely we are here to discuss. సభ సజావుగా నడవడానికి the House is not in order. సి.పి.ఐ. పార్టీ సభ్యులు పోడియం వద్ద ఉన్నారు. వారిని కూడా వారి వారి స్థానాలకు పిలిపించమని గౌరవ మల్లేష్ గార్ని కోరుతున్నాను. హౌజ్ ఆర్డర్‌లోలేదు. సబ్జక్ట్‌పై మాట్లాడతామని అంటున్నారు. మాట్లాడమనే మేము కూడా కోరుతున్నాము. మాకు కూడా జవాబు చెప్పడానికి అవకాశం ఇవ్వమని కోరుతున్నాము. Let all the Hon'ble Members go back and take their seats.

(అంతరాయం)

మిస్టర్ డెప్యుటీ స్పీకర్: దయచేసి కూర్చోండి. దయచేసి కూర్చోండి. The House is adjourned to meet again at 9.00 A.M., tomorrow i.e., 21-09-2012.

(The House then adjourned at 12.33 P.M., to meet again at 9.00 A.M., on 21-09-2012)